## డ్రగ్స్ కేసులో ఫెడ్లర్ మస్తాన్ సాయి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

కేసులోమస్తాన్ సాయి పేరు వినిపించింది. అరెస్ట్ అయిన మస్తాన్ సాయి ఫోన్ లో చాలా మంది అమ్మాయిల వీడియోలు ఉన్నట్లు గుర్తించారు పోలీసులు.పలువురు అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మస్తాన్ సాయి మొబైల్ లో వీడియోలపై ఆరా తీస్తున్నారు పోలీసులు . ఏపీ, తెలంగాణకు చెందిన అమ్మాయిలను టా÷-గ్గ÷ట్ గా పెట్టుకుని మస్తాన్ సాయి మోసం చేసినట్లు గుర్తించారు పోలీసులు.

## వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు మిగిలిన రూ.674 కోట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 35,374 మంది రైతుల ఖాతాల్లో రూ.472 కోట్లు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు గోతాలు కూడా అందజేయలేదని విమర్శించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని మంత్రి చెప్పారు. నష్టపోయిన కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఏమాత్రం వెనుకాడబోమని.. చివరి గింజ వరకూ కొంటామని చెప్పారు. జగన్ ప్రభుత్వ హయాంలో సివిల్ సప్లయిస్‌కు రైతులు ధాన్యం అమ్మారన్నారు. రైతులకు అప్పటి వైసీపీ సర్కారు నగదు చెల్లించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 వేల 724 మంది రైతులకు 1,674 కోట్లు రూపాయలు బకాయిలను జగన్ ప్రభుత్వం పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం మొదటి దశలో 1000 కోట్లను రైతులకు పంపిణీకి ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలో నెట్టేసిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు డబ్బులు కూడా చెల్లించలేదన్నారు. రూ. 40,500 కోట్ల రుణాలు సివిల్ సప్లై సంస్థ పేరు మీద గత ప్రభుత్వం రుణాలు తీసుకుందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థికంగా చేసిన అరాచకాలకు బ్యాంకులు భయపడిపోయాయన్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక తాము ఫోన్ చేస్తుంటే బ్యాంకర్లు ఫోన్లు ఎత్తడం మానేశారని మనోహర్ తెలిపారు. రైతులకు ఎక్కడా ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ఎటువంటి కష్టాలు లేకుండా పని చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో దళారులు స్వార్థంతో రైతులను ఇబ్బంది పెట్టారని.. వ్యాపారవేత్తలే కాదు.. రైతులు కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చెయ్యాలని.. దానికి అనుగుణంగా చర్యలు చేపట్టామని మనోహర్ పేర్కొన్నారు. ÷ూబోయే రోజుల్లో రైతులకు ధాన్యం అమ్మిన సొమ్ము 48 గంటల్లో చెల్లిస్తామని మనోహర్ తెలిపారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందజేస్తామన్నారు. రైతులు మిల్లర్లకు, దళారులకు, వ్యాపారవేత్తలకు భయపడాల్సిన పని లేదన్నారు. గతంలో రైతులకు ఇబ్బందులు కలిగించడానికి ధాన్యం కొనుగోలులో మిల్లుల చుట్టూ తిప్పారన్నారు. కంప్యూటర్ ఇచ్చిన చీటీల వలనే అలా జరిగిందని వైసీపీ నేతలు చెప్పుకొచ్చారన్నారు. కానీ అవి కంప్యూటర్ చీటీలు కాదని.. మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి వైసీపీ చేసిన కుట్ర అని పేర్కొన్నారు. బ్యాంకులకు ఫౌర సరఫరాల సంస్థ చెల్లించాల్సిన బకాయిల్లో మార్చి 30వ తేదీనాటికి 10 వేల కోట్ల బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉంటుందన్నారు. రైతులకు పంట బీమా ప్రీమియంను ఉచితంగా ప్రభుత్వమే చెల్లించేలా యోచన ఉందన్నారు.

## కోల్‌కతా హత్యాచార ఘటనపై దేశవ్యాప్త ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

అనంతరం తాను ఉండే ప్రాంతానికి తిరిగొచ్చి హాయిగా నిద్రపోయినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఉదయం సాక్ష్యాలను చెరిపివేయడానికి తన దుస్తులపై ఉన్న రక్తపు మరకలను తుడిచి పెట్టేందుకు ఉతుక్కున్నాడని చెప్పారు. అయితే.. అతడి బూట్లపై ఉన్న రక్తపు మరకల ఆధారంగా నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు. పౌర వాలంటీర్ అయిన నిందితుడికి ఈ ఆస్పత్రితో ఎలాంటి సంబంధం లేదని.. అప్పుడప్పుడు ఇక్కడికి వస్తాడని విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అనంతరం సిటీ పోలీసు కమిషనర్ వినీత్ గోయల్ మెడికల్ కళాశాలను రెండో రోజు పరిశీలించారు. నిరసనకు దిగిన వైద్యులతో సమావేశమయ్యారు. విచారణ పారదర్శకంగా జరుగుతోందని.. ఈ కేసులో ఎలాంటి వదంతులను



వ్యాపింపజేయవద్దని కోరారు. ఈ కేసులో ఇంకెవరి ప్రమేయమైనా ఉందా..? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ఇప్పటి వరకూ అలాంటి ఆధారాలు లభించలేదని.. బాధితురాలి తుది పోస్టుమార్టమ్ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ దర్యాప్తులో లభించిన ఆధారాలతో నివేదికను పోల్చి చూడాల్సి ఉంటుందని వెల్లడించారు. ప్రాథమిక పోస్ట్‌మార్టమ్ నివేదిక ప్రకారం.. బాధితురాలి కళ్లు, నోరు, అంతర్గత అవయవాల నుంచి రక్తస్రావం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర భాగాల్లో కూడా గాయాలు ఉన్నట్లు తేలింది. అయితే.. వైద్యురాలిని మొదట హత్య చేసి.. ఆ తర్వాత నిందితుడు అత్యాచారానికి పాల్పడి ఉంటాడని మరో పోలీసు అధికారి వెల్లడించారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకూ పనిచేసిన సిబ్బందిని విచారించినట్లు.. సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేపట్టినట్లు వివరించారు. నిరసనకు దిగిన జూనియర్ డాక్టర్లతో చర్చలు చేపట్టామని.. వారి డిమాండ్ మేరకు ఓ పోలిస్ అధికారిపై చర్యలు తీసుకున్నట్లు పోలీసు కమిషనర్ వెల్లడించారు. ఈ కేసు విషయంలో పోలీసులు ఎలాంటి విషయాలను దాచడం లేదని తెలిపారు. మరోవైపు జూనియర్ వైద్యులు తమ డిమాండ్లు పూర్తిగా నెరవేరే వరకూ నిరసనను కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

నిందితుడు సంజయ్ రాయ్ దర్యాప్తు సమయంలో ఎటువంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయకపోగా.. తనను ఉరి తీయాలనుకుంటే తీసుకోవాలంటూ.. ఎదురుచెప్పినట్లు పోలీసులు చెబుతున్నారు. అతడి ఫోన్ నిండా అశ్లీల వీడియోలు ఉన్నట్లు తెలుస్తోంది. అతడికి ఇప్పటికే నాలుగు పెళ్లిళ్లు జరిగినట్లు సమాచారం. ఈ ఘటన చోటుచేసుకునే ముందు మృతురాలి గురించి పలు విషయాలను తోటి సిబ్బంది తెలిపారు. గురువారం రాత్రి విధుల్లోకి వచ్చిన ఆమె.. ఒలింపిక్స్ పోటీలను వీక్షించినట్లు చెప్పారు. ఈ ఘటన చోటుచేసుకోవడానికి కొన్ని గంటల ముందు నీరజ్ చోప్రా జావెలిన్ త్రో ÷నైల్‌ను ఆమె వీక్షించినట్లు తెలిపారు. తన తోటి సిబ్బందితో కలిసి డిన్నర్ చేసి.. ఆ తర్వాత తల్లికి ఫోన్ చేసి మాట్లాడినట్లు వివరించారు. ఆ తర్వాత ఆమె సెమినార్ హాల్‌లో చదువుకునేందుకు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ కేసు రాజకీయ రంగు పులుము కోవడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఆదివారం లోగా కోల్‌కతా పోలీసులు కేసును పరిష్కరించలేకపోతే.. దీన్ని సీబీఐకి అప్పగిస్తామన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష భాజపా నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్న వేళ దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్ లో జూనియర్ మెడికో మర్డర్ పై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఉదయం మృతురాలి ఇంటికెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మమత.. కేసును వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఆగస్టు 18 నాటికి పోలీసులు దర్యాప్తు పూర్తి చేయకపోతే సీబీఐకి అప్పగిస్తామని తెలిపారు. కేసులో ఎంతమంది నిందితులున్నా..వారందరినీ ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె పోలీసులకు డెడ్ లైన్ విధించారు. మరో వైపు మెడికో మర్డర్ పై ఆందోళనలు మరింత ఉధృతమవుతున్నాయి. ఖీఉ కర్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్ తన పోస్టుకు రిజైన్ చేశారు. అటు దేశ వ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల భద్రతకు కేంద్రం ప్రోటోకాల్ రిలీజ్ చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది. అటు బాధిత కుటంబానికి పరిహారం చెల్లించాలని ఫోర్డా స్పష్టం చేసింది.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై వైఎస్ జగన్ ఫోకస్

మొదటిపేజీ తరువాయి..

వైఎస్ జగన్ దృష్టిసారించారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఉమ్మడి విశాఖలో ఐదు నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. కాగా.. మంగళ,బుధవారాల్లో మిగిలిన నియోజకవర్గాల నేతలు ఆయన సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ కారణంగా ఇతర నాయకులు జగన్‌ను కలిసేందుకు అవకాశంలేదని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది. ఇక, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నేడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదేనని ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. వైసీపీ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైసీపీకి పూర్తి బలం ఉందని బొత్స సత్యనారాయణ తెలిపారు. 838 ఓట్లలో 500 పైచిలుకు తమకు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ పడుతుందని తాను అనుకోవడం లేదని పేర్కొన్నారు. వైసీపీకి పూర్తి బలం ఉన్నప్పుడు కూటమి అభ్యర్థిని ఎందుకు బరిలో నిలుపుతోందని అన్నారు. వైసీపీకి బలం ఉన్నప్పుడు అనైతికంగా ఎందుకు నిలబెడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాలంటే వ్యాపారం కాదని బొత్స సత్యనారాయణ అన్నారు. మెజార్టీ ఉంది కాబట్టే తాము పోటీ చేస్తున్నామని ఆయన తెలిపారు. తమకు వివాదం అవసరం లేదని చెప్పారు. రాజకీయాల్లో విలువలు అవసరమని హితవుపలికారు. సంఖ్య దగ్గరగా ఉంటే తప్పు లేదు కానీ మెజార్టీ మొత్తం తమకే ఉన్నప్పుడు టీడీపీ అభ్యర్థిని నిలబడెతుందని అనుకోవడం లేదన్నారు. ఒకవేళ టీడీపీ పోటీ పెడితే అది దుశ్చర్యే అవుతుందని మండిపడ్డారు.

## అక్టోబర్ నుంచి కొత్త మద్యం పాలసీ

మొదటిపేజీ తరువాయి..

మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. గత ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరిగిందని అధ్యయంలో తేలినట్లు ప్రభుత్వం చెబుతోంది. అక్టోబర్ నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురానున్న ప్రభుత్వం... ఆ మేరకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో పర్యటించిన అధికారులు.. ఆయా చోట్ల అమలు చేస్తున్న మద్యం విధానాలను అధ్యయనం చేశారు. ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. మద్యం కొనగోళ్లపై ఆయా కంపెనీలతో ఎక్సైజ్ శాఖ అధికారులు చర్చించారు. అన్ని రకాల ఎంఎన్‌సీ బ్రాండ్లకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో ప్రముఖ బ్రాండ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అమరావతి: ఏపీ ఎన్నికల్లో మద్యం ధరలపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎ పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మద్యం ధరల తగ్గింపు, నాణ్యమైన లిక్కర్ విక్రయాలపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అక్టోబర్ నుంచి అమల్లోకి రానుందని వినిపిస్తోంది. ఇందులో భాగంగా మద్యం పాలసీపై ప్రభుత్వం కసరత్తు తుది దశకు చేరుకుంది. పలు రాష్టాల్లో మద్యం విధానంపై అధ్యయనం చేశారు. ఏపీలో కొత్త మద్యం పాలసీ అమల్లోకి వస్తే, మద్యం ధరలు భారీగా తగ్గనున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం మద్య నిషేధం అని హామీ ఇచ్చినా, అమలు చేయలేదని ప్రభుత్వమే లిక్కర్ విక్రయాలు చేపట్టిందని కూటమి నేతలు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన మద్యం పాలసీని రద్దు చేసి, గతంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పాత మద్యం పాలసీని అమలు చేయనున్నారు. అయితే లిక్కర్ పాలసీలో స్వల్ప మార్పులు చేయనుంది కూటమి ప్రభుత్వం. తక్కువ ధరలకే నాణ్యమైన మద్యం అందించేలా చర్యలు చేపడుతోంది. క్వార్టర్ బాటిల్ రూ.100 లోపే ఉండేలని భావిస్తోంది. దీని కోసం ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం బ్రాండ్ల కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. అధికారులు, లిక్కర్ సంస్థల యాజమాన్యంతో జరిపిన చర్చలు సఫలమైతే వచ్చే నెల నుంచి ప్రముఖ బ్రాండ్లు ఏపీలో తక్కువ ధరలకే అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో చంద్రబాబు సర్కార్ రాష్ట్రంలో నూతన మద్యం విధానంపై కసరత్తు చేస్తోంది. తెలంగాణ, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లి ఆ రాష్ట్రాల్లో మద్యం విధానాన్ని పరిశీలించాయి. ఆయా రాష్టాల్లో లిక్కర్ పాలసీపై అధ్యయనం చేసిన ఎక్సైజ్ శాఖ ఏపీలో నూతన మద్యం విధానం రూపకల్పన చేస్తోంది. ఆరు రాష్ట్రాల్లో మద్యం విక్రయాలు, బార్లలో మద్యం ధరలు, మద్యం నాణ్యత, లిక్కర్ షాపులు, డిజిటల్ పేమెంట్ అంశాలపై ఈ అధికారుల బృందాలు అధ్యయనం చేశాయి. ప్రభుత్వం ఇచ్చిన డెడ్ లైన్ ప్రకారం ఆగస్ట్ 12వ తేదీలోగా నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. ఎక్సైజ్ శాఖ పలు అంశాలను మద్యం పాలసీలో చేర్చడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసింది. అంతా ఓకే అయితే అక్టోబర్ 1 నుంచి, లేక తొలి వారంలో ఎప్పుడైనా రాష్ట్రంలో ఈ కొత్త మద్యం పాలసీ అమల్లోకి రానుంది.

## పారిశ్రామికంగా వెనకబడ్డ ఏపి

మొదటిపేజీ తరువాయి..

నూతన పాలసీని తయారు చేయాలని దిశా నిర్దేశర చేశారు. 'వైసీపీ పాలనలో ఏపీలో పరిశ్రమలు కునారిల్లే స్థితికి దిగజారాయి. జగన్ సర్కార్ వైఫల్యంతో పరిశ్రమల స్థాపనలో ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. దాన్ని తిరిగి తీసుకురావాలి. 100 రోజుల్లోగా పారిశ్రామికాభివృద్ధి కోసం ముఖ్య పాలసీలు అమలు చేయాలి. ఈ నెల16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహిస్తాం. 2014-19 మధ్య కాలంలో పరిశ్రమల స్థాపనలో ఏపీ ముందంజలో ఉండేది. ప్రభుత్వం కల్పించే వివిధ రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాల్లో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉండేది. మళ్ళీ అలాంటి పరిస్థితులు కల్పించి పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగే రీతిలో నూతన పారిశ్రామిక విధానాన్ని రూపకల్పన చేయాలి. పీపీపీ, పి-4 విధానాలను నూతన విధానంలో పొందుపర్చాలి. పరిశ్రమల ఏర్పాటుకు అవసమైన అనుమతులు వేగంగా ఇవ్వాలి. అలాంటప్పుడే పరిశ్రమలు త్వరగా ఏర్పాటు అవుతాయి. దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా10 ఓడరేవులు,10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఏపీలో అందుబాటులో ఉన్నాయి. వాటన్నింటినీ పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే పారిశ్రామికాభివృద్ధిలో దేశంలోనే ఏపీ నంబర్ 1 స్థానంలో నిలుస్తుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## జెపిసితో దర్యాప్తు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి..

వెలుగుచూడటంతో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరిస్తోందా? అని ప్రశ్నించారు. అదానీ గ్రూప్‌పై హిండెన్ బర్గ్ నివేదికతో లక్షలాది మంది భారతీయుల పొదుపులు ప్రమాదంలో ఉన్నాయని.. ఈ అంశంపై విచారణ చేపట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆరోపణలు వాస్తవమై? వ్యాపారులు కష్టపడి దాచుకున్న సంపద పోగొట్టుకుంటే ప్రధాన మంత్రా లేదా సెబీ చీఫ్ లేదా అదానీ ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. ఈ అంశంలో జెపిసి విచారణకు ప్రధాని ఎందుకు వెనకడుగు వేస్తున్నారో స్పష్టమౌతోందని అన్నారు. స్టాక్ మార్కెట్‌లో చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారు లకు భద్రత కల్పించాలంటే జెపిసి విచారణ తప్పనిసరి అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. భారత రాజ్యాంగ విలువలను పక్కన పెట్టి తన మిత్రులను కాపాడుకునేందుకు ప్రధాని యత్నిస్తుంటారని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. తమ మిత్రులైన కార్పోరేట్ల అవినీతి విధానాలను రక్షించేందుకు, కేవలం కార్పోరేట్ ప్రయోజనాలను కాపాడేందుకు మాత్రమే బిజెపి పనిచేస్తోందని సిపిఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పేర్కొన్నారు. జెపిసి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.



జెపిసి విచారణ చేపట్టాల్సిందేనని సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. అదానీ విదేశీ ఫండ్లలో సెబీ చీఫ్, ఆమె భర్తకు వాటాలున్నాయని షార్ట్ సెల్లింగ్ సంస్థ, మార్కెట్ రీసెర్చ్ కంపెనీ హిండెన్‌బర్గ్ తాజా నివేదిక దేశవ్యాప్తంగా పెను దుమారం రేపుతోంది. కార్పొరేట్ కంపెనీల ముందు ప్రస్తుత ప్రభుత్వం ఎలా సాగిలపడుతున్నదనే వివరాలను హిండెన్‌బర్గ్ నివేదిక బహిర్గతం చేయడంతో రాజకీయ నేతలు ఈ నివేదికపై భుజాలు తడుముకుంటున్నారని సీపీఐ ప్రధాన కార్యదర్శి డీ రాజా పేర్కొన్నారు. మార్కెట్ కార్యకలాపాలను సెబీ నియంత్రించాల్సి ఉండగా సెబీ చీఫ్, ఆమె భర్త అదానీ గ్రూప్ విదేశీ ఫండ్లలో వాటాలు కలిగిఉన్నారని వివరించారు. మరి ఈ క్రమంలో సెబీ మార్కెట్‌ను ఎలా నియంత్రిస్తుంది, సెబీ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందా అనే సందేహాలు వెల్లడవుతున్నాయని చెప్పారు. సెబీ అధిపతిగా కొనసాగేందుకు ఆమెకు ఏమాత్రం నైతిక హక్కు లేదని, తక్షణమే సెబీ చీఫ్‌గా వైదొలగాలనే డిమాండ్లు ముందుకొచ్చాయని అన్నారు. హిండెన్‌బర్గ్ నివేదికలో తీవ్రమైన అంశాలు వెలుగుచూశాయని, ఇందులో ఆర్థిక, రాజకీయ అంశాలు ఇమిడిఉండటంతో ఉన్నతస్థాయి దర్యాప్తు చేపట్టాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డీ రాజా డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నలన్నింటిపై లోతైన దర్యాప్తు జరిపేందుకు జేపీసీ ఏర్పాటు చేయడం మేలని చెప్పారు. రాహుల్ గాంధీ కూడా జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటును కోరుతున్నారని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను సరిగ్గా నిర్వహించడం లేదని, పాలకులు కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థ ఛిద్రమవుతున్నదని, ఇప్పుడిదే అందరినీ బాధిస్తున్న విషయమని ఆయన పేర్కొన్నారు.

## ఆసుపత్రులను భ్రష్టుపట్టించిన జగన్

మొదటిపేజీ తరువాయి..



కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వాసుపత్రులను ఆదర్శనీయంగా తీర్చిదిద్దాలని బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులను దేశంలోనే బెస్ట్ హాస్పిటల్స్‌గా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారుల్ని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. 'వైద్యారోగ్యశాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయండి. టెలీ మెడిసిన్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించండి. గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించింది. ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత తప్పనిసరి. రోగులకు శుభ్రమైన బెడ్‌షీట్లు అందించాలి. రాష్ట్రంలో ఎక్కడా డోలీ మోతలు కనిపించొద్దు. ఫీడర్ అంబులెన్స్‌ల ద్వారా రోగులను తరలించాలి. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి' అని సూచించారు. నకిలీ సదరం ధ్రువపత్రాలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. నకిలీ సదరం సర్టిఫికెట్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 'అంగవైకల్యం ఉన్నవారికి వివిధ రూపాల్లో పింఛన్లు ఇస్తున్నాం. నకిలీ సదరం ధ్రువపత్రాల జారీపై చర్యలు తీసుకోండి. అలాంటి ధ్రువపత్రాలపై పూర్తి సమాచారం సేకరించండి. పంచాయతీ రాజ్ శాఖ సమన్వయంతో నకిలీ పత్రాలు కట్టడి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో పీపీపీ విధానంలో ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. ఈ ఆస్పత్రికి ప్రభుత్వమే స్థలం ఇస్తుంది. ప్రభుత్వ, పీపీపీ ఆస్పత్రులను ఒకే గొడుగు కిందకు తెస్తాం. ప్రభుత్వం తరఫున యాప్ రూపొందించాలి. హెల్త్ కార్డుతో ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన వ్యక్తి వివరాలు నమోదు చేయాలి. రోగికి అందించే వైద్య సేవలు, మందుల వివరాలు నమోదు కావాలి. కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీగా సేకరించాలని సీఎం ఆదేశించారు.

## ఎయిడ్స్ వ్యాధి కట్టడి ఎలానో మీకు తెలుసా?

పూర్తి అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ..

ఎయిడ్స్ నుండి రక్షణకు క్రమశిక్షణా జీవితమే మార్గం..

జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

విజయవాడ,ఆగస్టు12(సూర్యవాస్తవం ): ఎయిడ్స్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించి వ్యాధిని నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని క్రమశిక్షణా జీవితమే ఎయిడ్స్ వ్యాధి రక్షణకు ఏకైక మార్గమని, వ్యాధి బారిన పడిన వారి పట్ల వివక్షత చూపకుండా మనోధైర్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అన్నారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మొగల్రాజపురం సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన హెచ్ఐవి అండ్ ఎస్‌టిఐ (సెక్స్‌వల్లీ ట్రాన్స్‌మీటెడ్ ఇన్‌ఫెక్షన్స్) అవగాహనలో భాగంగా "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ జి. సృజన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశల వారిగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ మహమ్మారి భూతం అనే భయం పోగొట్టి ప్రజల్లో ధైర్యం కల్పించడం ద్వారా వ్యాధిగ్రస్తుల కేసుల సంఖ్యను దాదాపు 86 శాతం తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలలో మరింత అవగాహన కల్పించడం ద్వారానే ఎయిడ్స్ వ్యాధిని పూర్తి స్థాయిలో అరికట్టగలుగుతామన్నారు. గతంలో "పులిరాజుకు ఎయిడ్స్ వస్తుందా?" అనే ఒక్క నినాదం ప్రజలను ఎంతో ఆలోచింప చేయగలిగిందన్నారు. నేటి "మీకు తెలుసా" కాంపెయిన్ ద్వారా ఎయిడ్స్ వ్యాధి ఏవిధంగా వ్యాపిస్తుంది, నివారణ మార్గాలు, వ్యాధి పరీక్షలు నిర్వహించుకోవడం, వైద్య సేవలు పొందడం, కండోమ్ వాడకం, వ్యాధి నివారణ పై చర్చాగోష్టులు నిర్వహించడం, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా ఉండడం, టోల్ ఫ్రీ నెంబర్ 1097 ద్వారా సహకారం పొందడం, వైరల్‌లోడ్ తగ్గించడం వంటి అంశాలను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక ప్రచార పద్ధతుల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యంగా ప్రజలు క్రమశిక్షణ జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. చెడు వ్యసనాలు, విచ్చలవిడి శృంగారానికి పాల్పడడం వంటి వాటికి దూరంగా ఉండడం ఉత్తమమైన మార్గం అని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు. స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్ డా. కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పూర్తి స్థాయిలో నివారించేందుకు "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం ఒక "థీమ్"ను తీసుకుని ఎనిమిది వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించేందుకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరంలో ఎయిడ్స్ వ్యాధి మరణాల రేటును 76.04 శాతానికి తగ్గించగలిగామని, అవగాహన సదస్సుల ద్వారా 90 శాతం మరణాలను అరికట్టడంతో పాటు నూరు శాతం ఎయిడ్స్ నివారించాలన్నదే లక్ష్యమన్నారు. వ్యాధి బారిన పడిన వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ పౌష్టికాహారాన్ని, మందులను అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. సృజన ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా భాధ్యత కలిగిన పౌరునిగా పరిపూర్ణ చైతన్యంతో మానవతా వాధిగా ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని... మనసా వాచా కర్మణతో అన్ని విషయాలలో ముందుంటానని.. నాతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటివారు మీకు తెలుసా కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యేందుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కెఎల్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అహుతులను ఆలరించాయి. కార్యక్రమంలో స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్లు డా. కామేశ్వర ప్రసాద్, డా. మంజుల, డా. భాగ్యలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ డా. సరస్వతి దేవి, కో-ఆర్డినేటర్ డా. రాజేంద్రప్రసాద్ , డియంఅండ్ హెచ్‌వో యం. సుహాసిని, ఎయిడ్స్ కంట్రోల్ జిల్లా అధికారిణి డా. జి. ఉషారాణి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ రామ్, యువజన సర్వీసుల శాఖ జిల్లా మేనేజర్ సుబ్బారావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో-ఆర్డినేటర్ అరవ రమేష్ పాల్గొన్నారు.

Truth of News సూర్య http://www.suryavastavam.in వాస్తవం

# సంపాదకీయం

## ప్రాంతీయ పార్టీలకు సెగ పెడుతున్న మోడీ !

ప్రాంతీయ పార్టీలకు దేశంలో రాజకీయ మనుగడ జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. బిజెపి ముఖ్యంగా మోడీ ద్వయం ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారు గట్టిగా నిలదీయలేక పోతున్నారు. దేంలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాంతీయ పార్టీలను కేంద్రం కూడా విశ్వాసంలోకి తీసుకోలేక పోతున్నది. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి సమస్యపైనా చర్చ చేయకుండా మమ అనిపించడమే ఇందుకు నిదర్శనం. జిఎస్టీపై నిర్మలా సీతారామన్ తలబిరుసుగా సమాధానం ఇచ్చినా రాష్ట్రాల్లో గట్టిగా నిరసనలు తెలపలేక పోయారు. ప్రజల సమస్యలను నిలదీయడంలో ఈ పార్టీలు విఫలం అవుతున్నాయి. ఇకపోతే దారికి తెచ్చుకునే క్రమంలో జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించు కోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించ డం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలి గారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. బెయిల్ దొరక్క పోవడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. జార్ఖ్డ్ సిఎం సోరేన్ ఎలాగో బెయిల్ దక్కించుకుని మళ్లీ పీఠం ఎక్కారు. అయినా వీరికి తాత్కాలిక ఏరట మాత్రమే దక్కింది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తనయ కూడా బెయిల్ కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్ల గొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం అని భావించారు. మొన్నట ఇపార్లమెంట్ ఎన్నికల్లో ఇది కొంత మేర సఫలం అయ్యింది. అందుకే కాంగ్రెస్ ఎక్కువ సీట్లను దక్కించుకోగలిగింది. అదే సమయంలో బిజెపి తన సీట్లను భారీగా కల్పోయింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందు వల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. రాజకీయంగా మరింతగా బలపడేం దుకు మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశ మవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 10 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. సరికదా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయగలిగారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపితో జతకట్టడం ద్వారా బిజెపి లబ్ది పొందింది. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. తెలంగాణలో మోడీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారనే ప్రచారం ఉంది. అందుకు పాలు రాష్ట్రాల్లో నేతలు ఇడి, సిబిఐ కేసుల్లో జైలుకు వెళ్లారు. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. అయితే ఆయన చట్టపరంగా పోరాడి బెయిల్ తెచ్చుకోగలిగారు. ఇప్పుడు ఆయన ఇక తన పోరాటం బిజెపిపైనే అని ప్రకటించారు. అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజారంజక పాలన సాగిస్తేనే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండలదు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్

తిరుమల సూర్య వాస్తవం ప్రతినిధి

రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా... సస్యశ్యామలంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవి





కుమార్ తెలిపారు. తిరుమల శ్రీవారిని సోమవారం రెవెన్యూ, విద్యుత్ శాఖ మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ విఐపీ విరామ సమయంలో దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. మొదటగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నానని, గతంలో జరిగినటువంటి అన్యాయాల వలన ఇబ్బంది పడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలన్నారు. ప్రజలందరూ ఏకతాటిపై ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేశారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కూడా తిరుమలలో నేడు లక్ష మందికి పైగా ముక్కులు తీర్చుకోవడం స్వయంగా చూస్తున్నానని, గత ఐదు సంవత్సరాలుగా తీవ్రంగా నష్టపోయామని 30 సంవత్సరాల వెనక్కి వెళ్ళామని, నష్టపోయిన కాలాన్ని తిరిగి పునర్నిర్మించుకోవడం కోసం మెరుగ్గా ముందుకెల్తూ భావితరాలకు మంచి చేయాలని లక్ష్యంతో గతంలో 2020 విజన్ తో ముందుకొచ్చారని, నేడు 2047 అనే విజన్తో ముఖ్యమంత్రి ముందుకెళుతున్నారని తెలిపారు. రాష్ట్రమే కాదు దేశం కూడా మున్ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మన ముఖ్యమంత్రి గారు అడుగులు వేస్తున్నారని తెలిపారు. తాను కూడా ముఖ్యమంత్రిని అనుసరిస్తూ రెవెన్యూ శాఖ తరపున రెవెన్యూ సదస్సులను పెట్టి గత ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో అన్యాక్రాంతం అయినటువంటి భూములకు సంబంధించి రెవెన్యూ సమస్యల పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి 45 రోజులపాటు రెవెన్యూ సదస్సు నిర్వహించి అందులో రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు ఫిర్యాదులు ఇవ్వడానికి భయపడుతున్నారని సమాచారం తమ వద్దకు వచ్చిందని, ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాంటి వారి కోసం ప్రత్యేకంగా కాల్ సెంటర్ పెట్టి వారి నుండి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. వందల సంవత్సరాలుగా అన్యాక్రాంతమైన అసైన్మెంట్ ల్యాండ్స్ ను పరిశీలించి వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా తిరుమల శ్రీవారిని దర్శించుకొనుటకు తాను, రెవెన్యూ శాఖ మంత్రి వచ్చామని ప్రజలకి మంచి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని తాము కూడా వారి మార్గంలోనే వెళ్లి, ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పరిపాలనను కొనసాగిస్తామని, గత ప్రభుత్వం చేసినటువంటి పొరపాటులు సరిదిద్దుకుంటూ ముందుకెళతామని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాలలో ఒక్క మెగా వాట్ విద్యుత్తు ఉత్పత్తి ఎక్కడ కూడా రాష్ట్రంలో జరగలేదని, విద్యుత్ చార్జీలను పరిశీలిస్తే ఏడు ఎనిమిది సార్లు పెంచారని, ప్రజలపై పెనుబారాన్ని మోపారని, రైతులకు మెరుగైన విద్యుత్ సౌకర్యం, ప్రజలకు నాణ్యమైన విద్యుత్తునిస్తు వినియోగానికి తగ్గ విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉంటామని రైతులు నష్టపోయే విధంగా ఏ విధమైన నిర్ణయం తీసుకోబోమని తెలిపారు.

## ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 30 వరకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ

### పకడ్బందీ గా గ్రామాల వారీ గా సదస్సు ల నిర్వహణ ప్రణాళికను రూపొందించండి

### సదస్సులకు అవసరమైన రెవెన్యూ రికార్డులను సిద్ధం చేసుకోండి : జిల్లా కలెక్టర్

చిత్తూరు, సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 12 : రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 30 వరకు రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఇందుకు రెవెన్యూ యంత్రాంగం మొత్తం సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తహశీల్దార్ లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలిసి రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 30 వరకు 45 రోజుల పాటు రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా ఏ గ్రామంలో ఏ తేదీలో సదస్సులు నిర్వహిస్తామనే అంశం పై తగు ప్రణాళికను పకడ్బందీగా సిద్ధం చేసి కలెక్టరేట్ కు పంపాలన్నారు. ప్రధానంగా మ్యూటేషన్, వెబ్ ల్యాండ్ లో కరక్షన్ లు, 1బి, దారి సమస్య, భూ తగాదాలు ఎక్కువగా ఉంటాయని, ఇలాంటి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సదస్సులను నిర్వహిస్తున్నదని, ఇందుకు అవసరమైన రికార్డులను అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. 22ఏ, ఫ్రీ హెూల్డ్ భూములకు సంబంధించి అన్ని విషయాలను పరిశీలించి అందుకు సంబంధించి రికార్డులను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి తహశీల్దార్ ప్రాథమికంగా వారి పరిధిలో ఏ రెవెన్యూ గ్రామంలో ఎక్కువ సమస్యలు వచ్చే అంశం పై ఒక నిర్ధారణకు వచ్చేందుకు గత 6 నెలల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించాలని, రెవెన్యూ సదస్సుల నిర్వహణలో మొదటి ప్రాధాన్యతగా ఆ గ్రామాలలో సదస్సులు నిర్వహించడం ద్వారా ఒత్తిడి తగ్గుతుందని, తీసుకున్న అర్జీల పై 45 రోజుల అనంతరం మరో 45 రోజులలో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టి మండల బృందం సమర్థవంతం గా పని చేయాలన్నారు. సదస్సుల్లో మండల సర్వేయర్, దేవాదాయ, వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్, అటవీ శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియామకంతో పాటు ఆర్ డి ఓ లు వారి డివిజన్ పరిధిలో మండలాలలో జరుగు సదస్సుల నిర్వహణను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని పెద్ద డివిజన్ లలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లను కూడా సదస్సుల పర్యవేక్షణకు నియామకం చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. సదస్సుల నిర్వహణకు ముందుగానే వి ఆర్ ఓ లు, వి ఆర్ ఏ లు, రెవెన్యూ సిబ్బందితో తహశీల్దార్లు ముందస్తు సమావేశం నిర్వహించుకుని,



సదస్సుల నిర్వహణ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. సదస్సులో తహశీల్దార్ లు, ఆర్ ఐ, సర్వేయర్లు అన్ని రకాల రికార్డులను తీసుకు వచ్చి పరిశీలించడంతో పాటు ఏ సమస్యకైనా నిర్ణీత సమయంలోపు నోటీసులిచ్చి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏ రోజున ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామనే అంశాన్ని ప్రజలకు తెలిసేలా పత్రికల ద్వారా, టాం టాం ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్, ఇతర సంబంధిత అధికారులు, మండలాల నుండి తహశీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అబాకస్ శిక్షణలో ఆర్.కె.అబాకస్ విద్యార్థి దర్శిల్‌కు అవార్డు ప్రదానం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

స్థానిక బైరాగిపట్టెడ నందు ఉన్న ఆర్.కె.అబాకస్ శిక్షణ కేంద్రంలో ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా శిక్షణ పూర్తి చేసి ఏపికి చెందిన ఎన్ఆర్ఐ విద్యార్థి




(నెదర్లాండ్స్) కాలసముద్రం దర్శిల్ అంతర్జాతీయ స్థాయిలో అబాకస్ పోటీల్లో ప్రథమ అవార్డు పొందారని ఆర్.కె.అబాకస్ ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా గత 10 సంవత్సరాలుగా వేలాది మందికి శిక్షణ ఇస్తూ వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి విజ్‌కిడ్ ఎడ్యుకేషన్ చెన్నై వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వహించి, అవార్డులు ప్రదానం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగా సోమవారం ఉదయం బైరాగిపట్టెడ నందు తల్లిదండ్రుల సమక్షంలో అవార్డులను ప్రదానం చేశారని ఆర్.కె.అబాకస్ డైరెక్టర్ విమల తెలిపారు. అనంతరం విద్యార్థి సంపూర్ణ అభివృద్ధికి అబాకస్, వేదగణితం, గణిత ప్రమాణికాల పుస్తకాలను, మోటివేషన్ పుస్తకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వీక్ష స్కూల్ హెడ్‌మాస్టర్ ఆర్.కె.విమల, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి రమాదేవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ నెల 25వ తేది ఆదివారం డిస్ట్రిక్ట్ లెవల్ అబాకస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చునని, ప్రతిభను కనబర్చిన వారికి వివిధ విభాగాల వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను నగదు బహుమతులు, మెరిట్ అవార్డులు అందజేయబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎం.ఆర్.పల్లి నందు గల 1)ఆర్.కె.అబాకస్ సెంటర్ నందు (సెల్ నెం.7386502450) గాని, లేక 2)కె.టి.రోడ్ నందు గల ఆర్.కె.అబాకస్ (సెల్ నెం.9000976246), 3)బైరాగిపట్టెడ నందు గల ఆర్.కె.అబాకస్ సెంటర్ (సెల్ నెం.99895 00074) నందు సంప్రదించాలని ఆర్.కె.అబాకస్ ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్ష

### మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు
### తల్లిదండ్రులకు రాళ్లబూదుగూరు పోలీసుల హెచ్చరిక

శాంతిపురం ఆగస్టు 12 సూర్య వాస్తవం

చిత్తూర్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు మద్యం



సేవించి వాహనాలు నడిపే వ్యక్తులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు రాళ్ళ బూదుగూరు ఎస్ ఐ తెలిపారు. సోమవారం శాంతిపురం మండల పరిధిలోని సొన్నేగానిపల్లి గ్రామానికి చెందిన బాబు అనే వ్యక్తి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి కుప్పం మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచినట్లు ఆయన తెలిపారు. సదరు వ్యక్తికి 6 నెలల సాధారణ జైలు శిక్ష లేదా 5,000/- రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. కనుక మండల పరిధిలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే శాంతిపురం మండలంలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు మైనర్ పిల్లలు వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారిపై చట్టపరమైన చర్య తీసుకొంటామని అన్నారు. వారిపై నూతన మోటార్ వాహనాల చట్టం ప్రకారం భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తామని హెచ్చరించారు.

## బీసీ హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

తిరుపతి జిల్లాలోని రేణిగుంట బీసీ బాలుర వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ అవ్వడం జరిగింది. దాదాపు గా 20 మంది బీసీ విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో ప్రాణాపాయ పరిస్థితీలో రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్



బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.యూ.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ కి ప్రధాన కారణం అయినటువంటి రేణిగుంట బీసీ హాస్టల్ వార్డెన్ తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. ఈ ఫుడ్ పాయిజన్ కి ప్రధానంగా ఆదివారం రాత్రి బయట ఆహారం, హాస్టల్ లో వండిన ఆహారంని మిక్స్ చేసిన ఆహారంని వార్డెన్ పేద బీసీ విద్యార్థులకి పెట్టి పేద బీసీ విద్యార్థుల జీవితాలతో అడుకుంటున్నారు. వార్డెన్ పై తక్షణమే ప్రభుత్వ క్రిమినల్ కేసులు పెట్టాలి, ఇటువంటి వ్యక్తులు వార్డెన్ పోస్ట్ కి అనర్హులని వాపోయారు. రాష్ట్ర బీసీ మంత్రివర్యులు సవిత తక్షణమే దీనిపై ప్రత్యేక కమిటీ వేసి ఫుడ్ పాయిజన్ అయిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ రాయలసీమ బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షులు భార్గావ్, ఆంధ్రప్రదేశ్ పశు వైద్య వర్శిటీ బీసీ ఇంచార్జ డాన్. ఏజరా,బీసీ విద్యార్థి నాయకులు పవన్ కుమార్,మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రతపై రాద్ధాంతం చేస్తున్న జగన్

రాజమహేంద్రవరం,ఆగస్ట్12(సూర్యవాస్తవం ):
వైకాపా అధ్యక్షుడు జగన్ సెక్యూరిటీని తాము తగ్గించలేదని.. భద్రత కుదించారంటూ ఆయన అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. 'సెక్యూరిటీ లేకపోతే ప్రజలు దాడి చేస్తారని జగన్ భయపడుతున్నారని అన్నారు. సిఎంగా ప్రజలను పట్టించుకోలేదని, ఇప్పుడేమో ప్రజల్లోకి రాలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. రాజమహేంద్రవరం జైలును పరిశీలించిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు.

రాష్ట్రంలో 20 వేల మంది పోలీసుల కొరత ఉంటే ఆయనకు 900 మంది సెక్యూరిటీ కావాలా? మా అధినేత చంద్రబాబు ఎలాంటి తప్పు చేయక పోయినా 53 రోజులు జైలులో పెట్టారు. నేడు పరిస్థితులు తారుమారయ్యాయి. స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక భావోద్వేగానికి గురయ్యాను. జైలులో ఖైదీల సౌకర్యాలు పరిశీలించాను' అని అనిత తెలిపారు. జగన్ భద్రతను ఎవరూ తొలగించలేదని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. సెక్యూరిటీ లేకపోతే ప్రజలు తిరగబడతారని భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. రూల్స్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన భద్రత కల్పించామని చెప్పారు. రాజమండ్రి సెంట్రల్ జైలును హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. జైలు ఆధ్వర్యంలో పెట్రోలు బంక్‌ను ప్రారంభించిన అనంతరం.. సెంట్రల్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక హోం మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును జైలుకు పంపించడాన్ని ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. తమ నాయకుడిని 53 రోజులు అన్యాయంగా జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులు గుర్తుకువచ్చి బాధగా అనిపిస్తుందని అన్నారు. వైసీపీ పాలనలో అక్రమ కేసులకు చంద్రబాబు కూడా బాధితుడిగా మారారని పేర్కొన్నారు. అక్రమ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పాతాళానికి పడిపోయాయని తెలిపారు. వాళ్ల పాపాలు పండాయని.. అందుకే జన నాయకుడిని బాధపెట్టిన వైసీపీని పాతాళానికి తొక్కేలా ప్రజలు బలమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో సెంట్రల్ జైలులో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వంగలపూడి అనిత తెలిపారు. జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీసు సిబ్బంది తరహాలో తమకు కూడా ఈఎల్స్ కావాలని జైలు సిబ్బంది అడిగారని.. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సెంట్రల్ జైలులో డీఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వానికి విన్నవిస్తానని అన్నారు. అలాగే ఖైదీలకు క్షమాభిక్షను కూడా తిరిగి తీసుకొస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో సీఎం చంద్రబాబుని ఎన్ని అవమానాలకు గురి చేశారో గుర్తుకు వస్తే మనసుకు బాధ కలుగుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జైలు పరిసరాలను గమనించారు. ఈ సందర్భంగా అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైలుకి పంపించడాన్ని అనిత గుర్తు చేసుకున్నారు. లోపల కలియదిరిగిన ఆమె స్నేహ బ్లాక్ చూడగానే భావోద్వేగానికి గురయ్యారు. మాజీ సీఎం జగన్ సర్కార్ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి 52 రోజులు అకారణంగా జైల్లో పెట్టి వేధించింది. ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైల్లోని స్నేహ బ్లాక్‌లో ఉంచారు. స్నేహ బ్లాక్‌లో వసతులను చూసి అనిత చలించిపోయారు. వైసీపీ కక్ష సాధింపు రోజులు గుర్తుకువచ్చి బాధపడ్డారు. రానున్న రోజుల్లో సెంట్రల్ జైల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతాం' అని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## వక్ఫ్ సవరణలు.. నిలుపుదల చేయాలి..!

### రాష్ట్ర గవర్నర్ కు ఎం.హెచ్.పీ.ఎస్. విన్నపం ..

సూర్యవాస్తవం, విజయవాడ, ప్రతినిధి:– కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు – 2024ను ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా రాజ్ భవన్ లో ఫిర్యాదు చేశారు. ది.12-08-2 024న నాగుల్ మీరా రాజ్ భవన్ నందు మీడియాతో మాట్లాడుతూ 08-08-2024న కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ




పెట్టిందని, ఈ బిల్లు వలన ముస్లింల ప్రయోజనాలకు, ముస్లింల స్వేచ్ఛకు, ముస్లింల హక్కులకు భంగం కలిగే విధంగా ఉన్నాయని వాటిని గవర్నర్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళాలనే ఉద్దేశం మీద వినతిపత్రం అందచేశామని అన్నారు. ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింల దగ్గర నుంచి హరించడం తప్పా ముస్లిం సమాజానికి చేసింది శూన్యమని మౌలానా ఆజాద్ ఫౌండేషన్ ను మూసివేశారని, మైనార్టీ స్కాలర్షిప్స్ లో నిబంధనలు పెట్టారని, అయోధ్య రామ మందిరం, 370 ఆర్టికల్, హిజాబ్, త్రిబుల్ తలాఖ్, %చీ=జ, జూూా%, మైనార్టీల అభివృద్ధి ఇలా పరోక్షంగా ముస్లింలను అనగదొక్కుతున్న ఎన్డీఏ ప్రభుత్వం నేడు ఈ బిల్లు ద్వారా ముస్లింలను ప్రత్యక్షంగా అణగదొక్కాలని చూస్తుందని అన్నారు. ఈ బిల్లు అమలు జరిగితే వక్ఫ్ భూములు ఉండవని, వక్ఫ్ బోర్డు అధికారాలు తగ్గుతాయని, వక్ఫ్ బోర్డు పాలకమండలిలో అన్యమతస్తులు వస్తారని, వక్ఫ్ ట్రిబ్యునల్ మరియు సర్వే కమీషనర్ అధికారాలను కలెక్టర్ కు ఇస్తున్నారని అన్నారు. ఈ రోజు నేను ఈ విషయాలను గవర్నర్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళి ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బిల్లును ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని అంతేగాకుండా వక్ఫ్ బోర్డు పటిష్టం కొరకు వక్ఫ్ బోర్డులకు జ్యుడీషియల్ పవర్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సూచనలు చేయాలని వినతిపత్రం లో కోరామని తెలిపారు.

## చంద్రబాబుతో ప్రపంచబ్యాంక్ ప్రతినిధుల భేటీ

అమరావతి,ఆగస్ట్12(సూర్యవాస్తవం ): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం భేటీ అయింది. రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించింది. గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తున్న ఈ బృందం.. రాజధాని ప్రాంతంలోని భవనాలు, రహదారులను పరిశీలించింది. ప్రపంచంలోని ఉత్తమ ప్రమాణాలు, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అమరావతి నిర్మిస్తున్నామని ఆ బృందానికి సీఎం వివరించారు. సీఎంతో సమావేశమైన వారిలో వరల్డ్ బ్యాంకు ఇన్‌ఫ్రాస్టక్చర్ సీనియర్ స్పెషలిస్ట్ రఘు కేశవన్, లీడ్ ట్రాన్స్‌పోర్ట్ స్పెషలిస్టు గెరాల్డ్ పాల్అలీవియర్, సీనియర్ అర్బన్ స్పెషలిస్ట్ కింగ్ యున్ షెన్, సౌత్ ఆసియా అర్బన్ ప్రాక్టీస్ మేనేజర్ అబేదాలి రజాక్ ఎఫ్.ఖలీల్ ఉన్నారు. వారితో పాటు ఈ భేటీలో మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్

నార్పల సూర్య వాస్తవం : (అనంతపురం జిల్లా)
సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిని అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సి. బండమీద పల్లి టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ సందర్భంగా బండమీదపల్లి టిడిపి నాయకులు మాట్లాడుతూ బండమీద పల్లి గ్రామంలో ఈనెల01న పింఛన్ల పంపిణీ చేయడానికి ఎమ్మెల్యే వచ్చినప్పుడు గ్రామంలో నీటి సమస్య తాండవం చేస్తుండడంతో గ్రామస్థుల అభ్యర్థన మేరకు పగిలి



పోయిన పైపులను మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించి,అప్పటివరకు గ్రామస్థుల దాహార్తిని తీర్చడానికి నీటి ట్యాంకర్ల తో నీటి సరఫరా చేయిస్తుందని, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసినందుకు టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండమీద పల్లి కాయల రమణ యాదవ్, డీలర్ చెన్నయ్య, ప్రతాప్, రామన్న, నెట్టికంటి ఆదెప్ప, మారుతి ప్రసాద్, రాముడు, వేణుగోపాల్, చౌడయ్య గోపాల్ జయరాముడు యాదవ్, వెంకటరమణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు విశ్రాంతి స్థలం కేటాయించాలని వసుంధర దేవికి వినతి

హిందూపురం టౌన్ ఆగస్టు 12. (సూర్య వాస్తవం)
హిందూపురం పట్టణంలో మున్సిపల్ కూరగాయల మార్కెట్ సముదాయ భవనం సమీపంలో తమకు విశ్రాంతి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవికి హమాలీలు వినతి పత్రం సమర్పించారు,ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వసుంధర దేవికి టిడిపి సీనియర్ నాయకుడు జయసింహ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు,గత కొన్ని సంవత్సరాల క్రితం పురాతమైన కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న గాంధీ సర్కిల్లో తమకు విశ్రాంతి తీసుకోవడానికి ప్రత్యేకంగా ఒక స్థలం ఉండేది అన్నారు కూరగాయల మార్కెట్ నూతన సముదాయ భవనం నిర్మించడంతో తాము ఉన్న స్థలం కూడా మున్సిపాలిటీ వారు మార్కెట్ సముదాయ భవనానికి హద్దులు వేయడం జరిగిందన్నారు దీంతో గత6సంవత్సరాలుగా విశ్రాంతి తీసుకోవడానికి స్థలము లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినతిలో పేర్కొన్నారు రేయి పగలు తేడా లేకుండా హమాలి పని చేసుకుని కుటుంబ జీవనాల



సాగిస్తున్నామని తెలిపారు.నిత్యం పెద్ద పెద్ద దుకాణాలు.బస్సుల వద్ద బియ్యం. రాగులు మూటలు ఐరన్ స్తంభాలు ఎత్తడం. బస్సుల వద్ద లగేజ్ లోడ్ అన్లోడ్ ఇలాంటి పనులు నిర్వహిస్తుంటామన్నారు ఆ పనులు చేసే సమయంలో విపరీతంగా సుస్తి ఏర్పడుతుందని తద్వారా కాస్త విశ్రాంతి తీసుకోవడానికి కాస్త స్థలం కావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలం కేటాయిస్తే అక్కడ విశ్రాంతి తీసుకోవడానికి అవకాశం ఉందని వారు కోరారు. మీ సమస్యను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని వసుంధర దేవి హమాలీలతో పేర్కొన్నారు. దీంతో హమాలీలు హర్షం వ్యక్తం చేస్తూ వసుంధర దేవికి కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతపురంలో వక్ఫ్‌బోర్డ్ సవారణ చట్టం-2024,అఖిలపాక్ష చర్చ వేదిక కార్యక్రమం

అనంతపురం (సూర్య వాస్తవం):
అనంతపురం అర్బన్ అజాద్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు కే ఎం షకీల్ షఫీ గ నేత్రుత్వంలో వక్ఫ బోర్డ్ సవరణ చట్టం 2024 అఖిలపక్ష






చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు రాష్ట్ర మూతవల్లి అసోషియ్యాషన్ సభ్యులు, మత పెద్దలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు,న్యాయవదులు, హాజరై వాక్ఫబోర్డ్ సవారణ చటం గురించి చర్చించారు.ఈ కార్యక్రమం లో పెనుకొండ దర్గా పీఠధిపతి తాజ బాబా, మాజీ మున్సిపల్ నూర్ మహమ్మద్, మేయర్ వాసీమ్, సైఫుల్ల, రిజ్వాన్,ఖాజా,దాదా గాంధీ, అవాజ్ వాలి,తాజుద్దీన్,షౌకత్ ఖాన్,బాబా, మహబూబ్ బాషా,సాదిక్, స్టోర్ బాషా,నూర్,షైక్ష,బాబాజీ,అనంత రెడ్రాప్స్ సర్దార్,బషీర్ తదితరులు పాలుగోన్నారు.

## 18న ఆర్యవైశ్య సభ వార్షిక సర్వసభ్య సమావేశం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకాపరమేశ్వరి దేవి (అమ్మవారిశాల) ఆలయంలో ఈనెల 18వ తేదీ ఆదివారం ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు 134వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు అధ్యక్షులు బుశెట్టి రామ్మోహనరావు, కార్యదర్శి మురికి నా గేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లో పేర్కొన్న అంశాలతో పాటు, ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చ సాగుతుందని వివరించారు. కావున ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు సభ్యులు, కులబాంధవులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు విజ్ఞతతో వ్యవహరించండి

- కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు ఎట్టిపరిస్థితుల్లో పెట్టకండి
- వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసే విధంగానూ... పార్టీల మధ్య చిచ్చులు పెట్టేలాంటి పోస్టులకు దూరంగా ఉండండి
- మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడితే సహించం
- సోషల్ మీడియా అకౌంట్స్, పోస్టులను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందం ఏర్పాటు
- ప్రత్యేకంగా సీఐ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానంలో సుశిక్షితులైన సిబ్బందిచే 24%ఇ%7 పర్యవేక్షణ
- సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోం... చర్యలుంటాయి
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టినా చట్టపరమైన కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం ):
ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, యూట్యూబ్, టెలిగ్రాం, తదితర సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు విజ్ఞతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. అనాలోచితంగా పోస్టులు పెట్టడం వల్ల జరిగే కీడును గుర్తించాలన్నారు. కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు ఎట్టిపరిస్థితుల్లో పెట్టవద్దని సూచించారు. వ్యక్తిగత ప్రతిష్ట



దెబ్బతీసే విధంగానూ పార్టీల మధ్య చిచ్చులు పెట్టేలాంటి పోస్టులకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడితే సహించబోమన్నారు. సోషల్ మీడియా అకౌంట్స్, పోస్టులను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సాంకేతిక పరిజ్ఞానంలో సుశిక్షితులైన సి.ఐ మరియు సిబ్బందిచే 24%ఇ%7 పర్యవేక్షణ చేపట్టామన్నారు. సోషల్ మీడియా ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవాలను వక్రీకరిస్తూ ఎవరికి తోచిన విధంగా వారు పోస్టులు పెట్టి మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ... వ్యక్తిగత ప్రతిష్టకు దెబ్బ తీసే విధంగా పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా నిఘా పెట్టిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను ప్రత్యేక సైబర్ బృందం నిరంతరం పర్యవేక్షిస్తుంటారన్నారు. ఈ బృందం అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకొని 24%ఇ%7 పర్యవేక్షణలో ఉంటుందన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశ్యంతో పోస్టులు పెట్టిన వ్యక్తుల వివరాలను రాబట్టడం...వారికి నోటీసులు జారీ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు ఉపక్రమిస్తుందన్నారు. తాము పోస్టు పెట్టేటపుడు ఇతరుల మతాలు, కులాలు, మనోభావాలకు, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించకుండా ఉండాలన్నారు. పోస్టుల్లో వాస్తవాలను వక్రీకరించడం, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు చేయడం వలన ఇతరుల మనోభావాలు దెబ్బ తింటాయన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. సోషల్ మీడియాను పాజిటివ్ విషయాలను విస్తృతం చేసేందుకు, దూర ప్రాంతాల్లో ఉన్న మిత్రులు, బంధువులను దగ్గరి చేర్చే విధంగా వినియోగించుకోవాలని కోరారు. చాలామంది యువత సోషల్ మీడియాకు అలవాటు పడి, సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలనే లక్ష్యంతో ఫేక్ అకౌంట్స్ ప్రారంభించి, అనుచిత పోస్టులు పెట్టి, చట్టాన్ని అతిక్రమిస్తున్నారన్నారు. అంతేకాకుండా, తమ విలువైన సమయాన్ని వృదా చేసుకొంటూ, లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. యువత, ప్రజలు సోషల్ మీడియాను పాజిటివ్ కోణంలో వినియోగించుకోవాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకోవాలన్నారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉన్నామని ఇతరులచే గుర్తింపు పొందేందుకు విద్వేషాలు రెచ్చగొడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపైనా, వారిని ప్రోత్సహించే వారిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నెటిజనులను హెచ్చరించారు.

# ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలాలు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు

**స్థలవివాదాలు సృష్టించి బాధితులను ఇబ్బంది పెడుతుండటంపై స్పందించిన జిల్లా ఎస్పీ ... కేసుల నమోదుకు ఆదేశాలు జారీ**

**చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎవర్నీ ఉపేక్షింబోమని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం) కార్యక్రమంలో 115 ఫిర్యాదుల స్వీకరణ**

**జిల్లా ఎస్పీ మురళీకృష్ణ**

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలాలు కబ్జాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ స్పష్టం చేశారు. జిల్లా



పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం ) కార్యక్రమంలో ప్రజల నుండీ 115 ఫిర్యాదులు అందాయన్నారు. వీటిల్లో... కొంతమంది విలువైన స్థలాలను ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి భూములు కబ్జా చేయడంపై మరియు సైబర్ నేరాల బారినపడటంపై ఫిర్యాదులు స్వీకరించామన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులతో కేసులు నమోదు మూ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టామని ఎస్పీ పేర్కొన్నారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరించి సమస్యలు సృష్టించాలనుకుంటే ఎవర్నీ ఉపేక్షించమన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండని చెప్పారు.ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచనలిచ్చారు.అపరిచితుల నుండీ వచ్చే వీడియో కాల్స్ ను ఎట్టి పరిస్థితుల్లోను లిఫ్ట్ చేయరాదు. ఒకవేళ లిఫ్ట్ చేస్తే అవతలి వ్యక్తులు నగ్నంగా ఉండి మీకు చేసిన వీడియోకాల్ ను రికార్డ్ చేసి పోలీస్ కేసులో ఇరికిస్తామని బెదిరించడమే కాకుండా వేదింపులకు గురి చేసి మీ నుండీ డబ్బు దోచేస్తారు. జాగ్రత్త ఉండాలన్నారు. ఫలానా బ్యాంకు వారమని మొబైల్ ఫోన్లకు ఫోన్ చేసి...ఓ.టి.పి నంబర్ చెప్పమని అడుగుతారు, మీరు ఓటిపి చెప్పగానే మీ ఖాతాను ఖాళీ చేస్తారు. బ్యాంకు వారు ఎవరూ ఓటిపి అడగరని గుర్తుంచుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో ట్రేండింగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని వచ్చే ప్రకటనలు చూసి స్పందించకండి. అదేవిధంగా... ఆ సామాజిక మాధ్యమాలలో వచ్చే లింకులు, ఏపీకే ఫైళ్లు క్లిక్ చేయకండని తెలిపారు.మా అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకుంటే షేర్ మార్కెట్ ట్రేడింగ్ టిప్స్ ఇస్తామని,



లాభాలు చూపిస్తామని నమ్మిస్తారు మోసపోకండని పిలుపునిచ్చారు.ఏ.ఈ.పీ.ఎస్ ( ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టం ) మోసాలు ఎక్కువ జరిగే వీలున్నందున మీ ఆధార్ లింకును లాక్ చేసుకోవడం వల్ల సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా ఉంటారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే పార్ట్ టైం జాబ్ ప్రకటనలు చూసి మోసపోకండి. అవి వాస్తవమా కాదా అని లోతుగా సరిచూసుకున్నాకే ముందుకెళ్లదన్నారు. ఫెడెక్స్ కొరియర్ పేరుతో మీకు విదేశాల నుండీ పార్శిల్ కొరియర్ వచ్చిందని... అందులో డ్రగ్స్, వెపన్స్ ఉన్నాయని చెప్పి భయపెట్టి, కంగారు పెట్టి అరెస్టు చేయకుండా ఉండాలంటే ఫైన్ కడితే సరిపోతుందని చెప్పి డబ్బు దోచేస్తారు. జాగ్రత్త పడండి. అవి ఫేక్ అని గుర్తుంచుకోండన్నారు.సైబర్ క్రైం జరిగితే తక్షణమే చేయడానికి 1930, %ఘఘ.ఎఎవతీ-ఎతీఱఎవ.స్రశీఙ.ఱఅ% కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి

హిందూపురం టౌన్ ఆగస్టు 12. (సూర్య వాస్తవం)
హిందూపురం పట్టణం గాంధీ సర్కిల్లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నందమూరి



బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ఈ సందర్భంగా వేదమంత్రాలతో తెల్లవారుజాము 3-30 గంటల నుండి తెల్లవారుజాము 5-30 గంటల వరకు నిర్వహించిన దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో వసుందరా దేవి పాల్గొన్నారు, దాతల సహకారంతో మున్సిపల్ కూరగాయల మార్కెట్ సముదాయ భవనం ఆవరణంలో కోట్లాది రూపాయల తో అతి సుందరంగా నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తాదుల సమక్షంలో వేదమంత్రాలతో నిర్వహించిన ఆలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వసుంధర దేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు తెల్లవారుజాము శుభ ముహూర్తంలో ఆలయ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం అందులో తాను పాల్గొని తనచే ప్రత్యేక పూజలు నిర్వహించడం చాలా సంతోషమని నందమూరి వసుంధర దేవి హర్షం వ్యక్తం చేశారు ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలు అందిస్తారని ఆమె తెలిపారు ఆలయ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నందమూరి వసుంధర దేవికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆమె చే పూర్ణ కుంభం కార్యక్రమం నిర్వహించారు

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**

అనంతపురం వైద్యం
(సూర్య వాస్తవం అనంతపురం జిల్లా) :
జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ఆగష్టు నెల 20వ తేదీన నిర్వహించాలని, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం రోజులలో డీ వార్మింగ్ చేయబడని పిల్లలకు ఆగష్టు 28వ తేదీలో జరిగే మాప్ -అప్ రోజులలో అల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్రను వేయాలన్నారు. పిల్లలు, కిషోర్ బాలల కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. జిల్లాలోని 1197 ప్రాథమిక పాఠశాలలు, 189 ప్రభుత్వ యూపీ స్కూల్స్, 358 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 25



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, 2,302 అంగన్వాడి కేంద్రాల్లో, ప్రైవేట్ ప్రాథమిక, యుపి, ఉన్నత పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్ నర్సింగ్ కళాశాలల్లో, మరియు డిగ్రీ కళాశాలల్లోని 6,08,529 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఉచితంగా అందించే అల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చన్నారు. నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ, పి డి, డి ఆర్ డి ఎం, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డి ఈఓ, పి డి- ఐసిడిఎస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.నారాయణస్వామి, ఆర్బిఎస్కె మేనేజర్ డి.రజిత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అవగాహన కార్యక్రమం

శ్రీ సత్య సాయి జిల్లా, సూర్య వాస్తవం పుట్టపర్తి
ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు రెండు నెలల పాటు " మీకు తెలుసా " ప్రచార కార్యక్రమంను గోడ పత్రాలు విడుదల చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీ టీ. ఎస్ చేతన్ ఐ ఏ ఎస్ పుట్టపర్తి, శ్రీ సత్య సాయి జిల్లా హెచ్ఐవి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల సెక్సువల్లి ట్రాన్స్మిటెడ్ ఇన్ఫెక్షన్ ఎస్. టీ. ఐ గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నేతృత్వంలో " మీకు తెలుసా " రాష్ట్రస్థాయి "ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్" కార్యక్రమాన్ని ఈరోజు ఆగస్ట్ 12న జిల్లా కలెక్టర్ టీ. ఎస్ చేతన్ ఐఏఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డి .ఎమ్.హెచ్. ఓ డాక్టర్ సెల్వియ సాల్మన్, డి. సి .ఎస్. హెచ్ .డాక్టర్ తిప్పేంద్ర నాయక్, డి . ఎల్.ఏ.టీ.ఓ. డాక్టర్ తిప్పయ్య, హెచ్ఐవి జిల్లా కోఆర్డినేటర్ జి.వి రమణ ,జె జె ఆంజనేయులు, సి . ఎఫ్.ఐ వెంకట్, ఆర్.డి.ఓ.తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు గోడ పత్రికలు విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనాభాలో హెచ్ ఐవి మరియు సుఖ వ్యాధులు(ఎస్టీఐ) ల గురించి పరిజ్ఞానం, అవగాహన పెంపొందించండానికీ, సురక్షిత పద్ధతులు పాటించడానికి, హెచ్ ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకనుగుణంగా జిల్లాలో అవగాహనా కార్యక్రమాల్ని చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఇంటెన్సిఫయిడ్ ప్రచార కార్యక్రమాన్ని మీకు తెలుసా ? అన్న నినాదంతో




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చేపడుతోంది. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో హెచ్ ఐవి తో జీవిస్తున్న వారి సంఖ్యలో భారతదేశం రెండో స్థానంలో ఉన్నది.

దేశంలో హెచ్ ఐవి ప్రాబల్యం తక్కువగా ఉన్నప్పటికీ, 2023 నాటికి సుమారు 25.44 లక్షల మంది హెచ్ ఐవితో జీవిస్తున్నారు. 2022-23 సంవత్సరంలో 68,450 క్రొత్తగాహెచ్ . ఐ .వి. కి గురికావడము జరిగింది. జిల్లాల వారీగా క్రొత్తగా హెచ్ ఐవి బాధితుల పెరుగుదల చూస్తే 2007లో 156 గా బాధితుల సంఖ్య 2022 నాటికి 178కి పెరిగింది. మన రాష్ట్రంలో 2014-15 సంవత్సరములో 25,649 మంది క్రొత్తగా ఎఆర్ టి మందుల కోసం నమోదు చేసుకోగా 2023-24 లో కేవలం 14,257 మంది కొత్తగా నమోదు చేసుకున్నారు. 2024జులై నాటికి 2,22,425 మంది ఎఆర్టి మందులు వాడుతుంటే, వారిలో 10,104 మంది 15 నుండి 25 ఏళ్ల వయస్సు వారున్నారు. ఏ . ఆర్.టీ.మందులు వాడేవారిలో హెచ్ . ఐ.వి వైరస్ 96 శాతం మందిలో అదుపులో ఉంది. అంటే వీరిలో వైరస్ ఒకరినుండి ఒకరికి వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని చెప్పారు అయినప్పటికీ, 2004 నుండి ఇప్పటివరకు 1,48,270 మంది హెచ్. ఐ . వి.బారిన పడి మరణించడం గమనార్హం.

అందుకే అనుమానం ఉన్నవారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయించుకుని, ఒక వేళ హెచ్ ఐవి పాజిటివ్ అని బయటపడితే ఎఆర్టి సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కోరారు గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి హెచ్ . ఐ.వి.ఎలా సోకుతుంది, ఎలా నివారించ వచ్చు, వ్యాధి సోకినా వారి పట్ల ప్రేమతో కలసి మెలసి ఎలా జీవించాలనే విషయాల్ని తెలియ చేస్తారు. గ్రామాధికారులు, విద్యార్థులు ఆరోగ్య కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొంటారు. కళా ప్రదర్శనలు నిర్వహిస్తారు. సామాజిక మాధ్యమాలద్వారా వీడియోలు, మీమ్స్, వంటి వాటి ద్వారా అవగాహన కల్పిస్తారు. పట్టణాలలోని అతి జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటి-ఇంటి ప్రచారం చేస్తారు. గ్రూపు మీటింగులు పెట్టి హెచ్.ఐ.వి.గురించి చర్చిస్తారు. హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులతో మాట్లాడించి వారు ఎలా ఆరోగ్యాంగా జీవిస్తున్నారో తెలియ చేస్తారన్నారు. హెచ్ ఐవి బాధితుల పట్ల వివక్ష కనబర్చకుండా వ్యవహరిస్తే వారు కృంగిపోకుండా సంతోషంగా బతకవచ్చనే విషయాన్ని తెలియజేస్తారు.

రెడ్ రిబ్బను క్లబ్బుల ద్వారా విద్యార్థులు వారి స్నేహితులకు అవగాహనా కార్యక్రమాలు చేపడతారని వారి మిత్రులలో, ఎవరైనా నడవడిక వేరుగా ఉంటే వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ జరిగేలా చూస్తారన్నారు. హెచ్ . ఐ.వి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) యాక్టు 2017 సక్రమంగా అమలయ్యేలా వారికి అవగాహన కల్పిస్తారన్నారు. సంబంధిత ఇతర శాఖల ప్రతినిధులతో ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సంస్థలలో హెచ్ . ఐ.వి.గురించి ప్రణాళికాబద్ధంగా అవగాహన కల్పించే విధంగా తర్ఫీదునిచ్చారు.

# పారిశుద్ధ్యం కరవు రోగాల దరువు

శాంతిపురం ఆగస్టు 12 సూర్యవాస్తవం

మండల పరిధిలోని అబకలదొడ్డి పంచాయతీ కోతి గుట్ల పల్లి గ్రామంలో పారిశుద్ధ్యం కొరవడింది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మురుగు పారే వ్యవస్థ లేక కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో రోడ్డుపైన మురుగునీరు నిలువ ఉంటోంది. చెత్తాచెదారం ఒకే చోట పోగౌతూ ఉండడంతో గ్రామాలలో దుర్గంధం వెద జల్లుతోంది. దీంతో స్థానికులు మురుగు కాలువల వల్ల తాము అనారోగ్యానికి గురవుతున్నామని దోమలు విపరీతంగా పెరిగిపోయి జ్వరాల బారిన పడుతున్నామని వాపోయారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వంలో పంచాయతీలను అభివృద్ధి పరంగా బలోపేతం చేయాల్సిన నేతలు నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోవడంతో ఆ పంచాయతీ సర్పంచ్లు తాము అధికారం లో ఉన్నా నిధులు రాక నీరసించి పోయారు. పంచాయతీలకు సంబంధించిన నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంతో నియోజకవర్గ పరిధిలోని పంచాయతీలన్నీ అభివృద్ధి లేమితో కొట్టుమిట్టాడాయి. ప్రస్తుతం ఎన్ డి ఏ ఉమ్మడి కూటమి



ప్రభుత్వం అధికారంలో ఉంది. పంచాయతీలకు జవసత్వాలు కల్పించేందుకు ఆ శాఖకు చెందిన మంత్రిగా



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వం వహిస్తున్నారు. దీంతో నిధులకు కొరత ఉండదని పంచాయతీ అభివృద్ధి అనతికాలంలోనే పరుగులు పెడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

కానీ గతంలో ప్రతి స్వాతంత్ర దినోత్సవం నాడు కేవలం 100, 200 రూపాయలతో పిల్లలకు చాక్లెట్లు పంచి మొక్కుబడిగా జండా వందనం చేసి చేతులు దులుపుకునేవారు. ప్రస్తుత ప్రభుత్వం నేతలు అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో చిన్న పంచాయతీలకు పదివేల రూపాయలు పెద్ద పంచాయతీలకు 25 వేల రూపాయల నిధులను సగౌరవంగా జెండా పండుగను జరుపుకోవడానికి కేటాయించడం హర్షణీయమని పలువురు సర్పంచులు తమ ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ పంచాయతీల పడకేసిన అభివృద్ధికి ఊతమిచ్చేలా నిధులు విడుదల చేసి గ్రామీణ రహదారులను, పంచాయతీలలోని మురుగు కాలువల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను, వీధి దీపాలఏర్పాటు ద్వారా పటిష్టపరచాలని ఆయా పంచాయతీల సర్పంచులు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## రామచంద్రనాయక్ కు నామినేటెడ్ పదవి కల్పించాలి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

జనసేన పార్టీకి నిరంతర సేవలు అందించడంతోపాటు అనేక సామాజిక కార్యక్రమాలతో సమాజ హితం కోసం కృషి చేస్తున్న జనసేన ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షుడు రామచంద్రనాయక్ కు ప్రభుత్వం నామినేటెడ్ పదవి కల్పించాలని భారత యువజన వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ రాథోడ్



డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జనసేన పార్టీకి కోటి రూపాయలు విరాళం అందించడంతోపాటు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను 30 రోజులపాటు నిర్వహించి పార్టీ పట్ల తన విధేయతను చాటుకున్నారని తెలిపారు. అలాంటి రామచంద్రనాయక్ కు కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవి కల్పించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో భారత్ యువజన సంఘ నేతలు ఉదయగిరి సీతారాం వినోద్ రాజ్, విగ్నేష్, తేజ, బాలు నాయక్, మధుకర్ నాయక్, వరు నాయక్ పాల్గొన్నారు.

## బీసీల అవకాశాలకు ప్రాధాన్యత కల్పించాలి

కూటమి ప్రభుత్వం గెలుపులో భాగస్వాంగులైన బీసీలకు కూటమి ప్రభుత్వం రాజకీయ అవకాశాలు కల్పించి ఆదరించాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్ తెలిపారు. కూటమి విజయ సాధన నేపథ్యంలో గూడూరు నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు తల్లం ప్రసాద్ ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఈ మేరకు సోమవారం తిరుపతి అలిపిరికి చేరుకున్న పాదయాత్ర బృందానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్ ఘన స్వాగతం



పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీసీల మద్దతుతో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది అన్నారు. కూటమి విజయం సాధించడంతో గూడూరు బీచ్ సంఘం నేతలు తిరుమలకు పాదయాత్రగా విచ్చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారని తెలిపారు. బీసీలను గుర్తించి త్వరలో కల్పించనున్న నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించి వారి రాజకీయ ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నేతలు మధు మార్గచార్యులు, గూడూరు బీసీ సంఘ నేతలు కె వెంకటేష్, కె శ్రీకాంత్, సయ్యద్ నౌషద్ పాల్గొన్నారు.

## తిరుమలకు ద్విచక్ర వాహనాలపై ఆంక్షలు

### భక్తుల భద్రత దృష్ట్యా టీటీడీ నిర్ణయం

తిరుమల సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీవారి భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకొని తిరుమలకు ద్విచక్ర



వాహనదారులకు టిటిడి ఆంక్షలు విధించింది. ఈ మేరకు సోమవారం నుంచి సెప్టెంబర్ 30 వరకు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే 2 ఘాట్ రోడ్డులలో ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించేందుకు అనుమతించాలని నిర్ణయించింది. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వన్యప్రాణుల సంతానోత్పత్తి ఎక్కువగా ఉంటుందని టిటిడి ఫారెస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్ తెలిపారు. దీంతో క్రూర మృగాలు మొదటి ఘాట్ రోడ్డులో తరచుగా రోడ్లు దాటుతున్నాయి. భక్తులతో పాటు వన్యప్రాణుల ప్రయోజనాల దృష్ట్యా మానవ-జంతు సంఘర్షణను నివారించడానికి, సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనాలను మొదటి, రెండవ ఘాట్ రోడ్లలో అనుమతించాలని టీటీడీ నిర్ణయించింది. కావున భక్తులు ఈ మార్పును గమనించి టీటీడీకి సహకరించాలని ఒక ప్రకటనలో కోరింది.

## మంత్రులకు ఎమ్మెల్యే సత్కారం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి



రాష్ట్ర రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సత్కరించారు. శ్రీవారి దర్శనార్థం సోమవారం తిరుపతికి చేరుకున్న మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శాలువులు కప్పి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆరణి శివ కుమార్ ఘనంగా సత్కరించారు.

## సమస్యలు పరిష్కారానికి అందుబాటులో పోలీసులు

### జిల్లా పోలీస్ కార్యాలయానికి 80 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉ



ంటారని, ఏ సమస్య వచ్చినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో ప్రజలు ఫిర్యాదు చేయొచ్చని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలనుంచి 80 ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు వారి పరిధిలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఆ ఫిర్యాదులను మీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు, నేర విభాగం విమల కుమారి పాల్గొన్నారు.

## టీచర్ల సర్దుబాటులో లోపాలు సవరించాలి..

### ఎంఈఓ కు ఫ్యాప్టో నేతల వినతి...

మదనపల్లె క్రైమ్ సూర్యా వాస్తవం న్యూస్ :

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటుకు ప్రభుత్వం చొరవ చూపడంతో హర్షిస్తూ.. లోపాలను సరిద్దిదాలని ఎంఈఓ ప్రభాకర్ రెడ్డికి సోమవారం ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో జీతం తీసుకుంటున్న పాఠశాలనే ప్రాతిపదికగా తీసుకోవాలని, అలాగే మున్సిపల్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులను మున్సిపల్ మేనేజ్మెంటులో



సర్దుబాటు చేసిన తర్వాతనే మిగిలిన ఉపాధ్యాయులను ఇతర మేనేజ్మెంటులో సర్దుబాటు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వలన ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ వారిని మిగులు ఉపాధ్యాయులుగా చూపించారన్నారు. ఇలాంటి లోపాలను సరిదిద్ది ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పురం వెంకటరమణ, సుధాకర్, మోహన్, ఖాదర్ బాషా, ఖాజా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 164 అర్జీలు

### అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి : డి.ఆర్. ఓ పెంచలకిషోర్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్దేశించిన సమయం లోపు పరిష్కారం చూపాలని, అలసత్వం వహించరాదని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ పెంచల కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, చంద్రశేఖర్, కోదండ రామిరెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

శాఖల వారీగా అర్జీలవివరాలు..

రెవెన్యూ శాఖ %-% 110, ఎం.పి.డి. ఓ -4, పోలీస్ శాఖ- 3, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ %-% 4, మున్సిపల్ కమిషనర్ %-% 3, విద్యా శాఖ -3, అసిస్టెంట్ కేన్ కమిషనర్ -1,పీ. డి. డి. ఆర్. డి. ఏ -5, హార్టికల్చర్- 1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -1, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఏ పి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ -4, అటవీ శాఖ %-% 1, డ్వామా -7, సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ %-% 2, ఐ. సి. డి. ఎస్ -1, డి ఎం, హెచ్ ఓ -2, హౌసింగ్ -2, ఎస్ సి కార్పొరేషన్ -3, ఈ ఈ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -1, ఏ. పీ. ఎస్. ఆర్. టి. సి -1, డి. పీ. ఓ -4, పంచాయత్ సెక్రటరీ -1 వెరసి మొత్తం 164 వినతులు అందయని, అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా



పరిష్కరించాలని వివిధ శాఖలకు సంబందించిన అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు.

## హథీరాంజీ మఠం ఇంచార్జి ఏఓగా కెఎస్ రామారావు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి



శ్రీస్వామి హథీరాంజీ మఠం ఇంచార్జి ఏఓగా కెఎస్ రామారావు ఆదివారం తిరుపతిలోని మఠంలో పరిపాలన అధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. హథీరాంజీ మఠం ఫిట్ పర్సన్ గా కొనసాగిన డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు మాతృశాఖకు బదిలీ కావడంతో కనకదుర్గమ్మ గుడి ఆలయ ఈవోకు తిరుపతి హథీరాంజీ మఠం ఇంచార్జి ఏఓగా అదనపు బాధ్యతలను కేటాయించింది. ఆదివారం మఠం పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కెఎస్.రామారావుకు మఠం అధికారులు సాగరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీకళాశాల లో ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

కుప్పం ఆగస్టు 12 సూర్య వాస్తవం

గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి విశేషం గా కృషి చేసిన ఎస్. ఆర్ రంగనాథన్ పుట్టిన రోజు సందర్భంగా కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా



నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింకా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయ, పుస్తక పఠన ఆవశ్యకతను గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. నారాయణ మూర్తి మాట్లాడుతూ గొప్ప గొప్ప విజయాలు సాధించాలంటే ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని, పుస్తకం లోని మంచి విషయాలను మన మస్తకం లోకి ఎక్కించుకొని విషయ పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఐ.క్యూ. ఏ. సి కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పుస్తక పఠనాన్ని దినచర్య గా అలవాటు చేసుకోవాలని తెలిపారు. తెలుగు అధ్యాపకులు చంద్రబాబు మాట్లాడుతూ పుస్తకాలు చదివి అత్యంత గొప్ప స్థాయి లో నిలిచిన మహాను భావుల ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విజ్ఞాన భాండాగారం ఉంటుందని దానిని అందరూ దాచుకోవాలని సూచించారు.గ్రంథాలయ విభాగానికి చెందిన అధ్యాపకులు బాలకృష్ణ మాట్లాడుతూ వ్యక్తిని పరిపూర్ణంగా తీర్చి పుస్తకాలని,అవి విజ్ఞాన సోపానాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలో ప్రపంచ ఏనుగుల దినోత్సవం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీవెంకటేశ్వర జంతుప్రదర్శనశాలలో సోమవారం ప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూ క్యూరేటర్ సి. సెల్వం ఏనుగుల దినోత్సవం సందర్భంగా జూ పార్కుకు వచ్చిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అడవుల్లో ఏనుగులొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ





సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, పండ్లను ఏనుగులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో జూ పార్కు అసిస్టెంట్ క్యూరేటర్ జగదీష్ చంద్రప్రసాద్, జూ పార్కు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించండి.

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు శాలిని, ఉమా అజయ్ లు కమిషనర్ ను కలసి తమ వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజల నుండి వినతులను స్వీకరించిన కమిషనర్ ప్రజల నుండి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 62 మంది వినతులు అందాయని అన్నారు. ఇందులో ముఖ్యంగా నగరంలోని రోడ్లలో ఉన్న గుంతలను పూడ్చాలని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా జరిపించాలని డిప్యూటీ మేయర్ కోరారు. వర్షాలకు తమ వార్డు జలమయం అవుతోందని పరిష్కరించాలని కార్పొరేటర్ ఉమా అజయ్ కోరారు. బైరాగిపట్టెడ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఒకసారి పరిశీలించి పరిష్కరించాలని కార్పొరేటర్ శాలిని కోరారు.. సెట్టిపల్లి భూముల సమస్య పరిష్కరించాలని కోరగా పూర్తిగా అవగాహన చేసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చేపల మార్కెట్ దుకాణాల ధరలు తగ్గించాలని వ్యాపారస్తులు కోరగా, పెండింగ్ బిల్లులు చెల్లించాలని చెప్పారు. తమ ఇండ్ల.పైకి వచ్చిన చెట్ల కొమ్మలు తొలగించాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, కాలువలు శుభ్రం చేయించాలని ప్రజలు కోరారని తెలిపారు. వీటన్నింటిని త్వరగా పరిష్కరించాలని సంబంధిత



అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామి రెడ్డి, సెక్రటరీ రాధిక, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, నరేంద్ర, మహేష్, రాజు, శ్రావణి, ఆర్.ఓ.లు సేతు మాధవ్, కే.ఎల్.వర్మ, ఏ.సి.పి. బాల సుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి పాల్గొన్నారు.

## నేడే మునీశ్వర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు.

తవణంపల్లి సూర్య వాస్తవం న్యూస్ ఆగస్ట్ 13.

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం లోని అరగొండ గ్రామం నందు మంగళవారం 13వ తేదీ ఉదయం 10:30 గంటలకు సచివాలయం నందు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని మునీశ్వర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జి జగత్ నందటనాని ఊఏ రంజిత్ రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గం డాక్టర్ ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్




సహకారంతో వైదేహి హాస్పిటల్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో అన్ని రకాల జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని మునీశ్వర్ రెడ్డి దంపతులు తెలిపారు.

## పాత్ర చిన్నదైనా నటనకు సై

మలయాళ చిత్రపరిశ్రమకు చెందిన పలువురు యువ హీరోయిన్లు తమిళ చిత్రాల్లో నటించేందుకు ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. హీరో, దర్శకుడు, నిర్మాత, నిర్మాణ సంస్థ, ఆ సినిమాలో నటించే సహ నటీనటులు ఎవరు? ఇలా ఏ ఒక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, స్టోరీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ఆ పాత్ర చిన్నదా? పెద్దదా? అనే విషయాన్ని కూడా వారు పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో నిఖిలా విమల్ , అన్నా బెన్, రజీషా విజయన్, పార్వతి తిరువోతులను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 'వాళై' (÷ఎజీజీళిఠజీఠి) చిత్రంలో నటించిన నిఖిల, 'కొట్టుకాలి' మూవీలో నటించిన అన్నా బెన్ , తంగలాన్ సినిమాతో పార్వతి అచ్చం గ్రామీణ మహిళలుగా మారి తమ నటనతో ప్రాణం పోస్తున్నారు. ఈ సినిమాలు విడుదలైన తర్వాత ఈ ముగ్గురు యువ హీరోయిన్లు తమ పాత్రల్లో జీవించారంటూ ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తారని ఆయా చిత్ర యూనిట్ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా తమిళ చిత్రపరిశ్రమలో ఇతర భాషలకు చెందిన హీరోయిన్లు ఆధిపత్యం చెలాయిస్తుంటారు. కోలీవుడ్ దర్శకులు సైతం అందానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నటీనటుల ప్రతిభకు పెద్దపీట వేసి హీరోయిన్లను ఎంపిక చేస్తుంటారు. ఆ కోవలోనే మాలీవుడ్‌కు చెందిన యువ కథానాయికలకు దర్శకులు అవకాశాలు ఇస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. అలా వచ్చిన అవకాశాన్ని కూడా ఈ యువ హీరోయిన్లు సద్వినియోగం చేసుకుంటూ సినీ రంగంలో స్థిరపడిపోతున్నారు.







## నిర్మాత నీహారికకు మహేశ్‌బాబు అభినందనలు

### త్వరలోనే కమిటీ కుర్రోళ్లు సినిమా చూస్తానని హామీ

ఇటీవల థియేటర్లలో విడుదలై మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'మౌత్ టాక్ బాగా వస్తుండడంతో బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. మంచి ఫ్యామిలీ స్టోరీతో కుటుంబ ప్రేక్షకులను, యవతను బాగా ఆకట్టుకున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుని వీలేజ్ హ్యాపీడేస్ అనే పేరును సంపాదించుకోవడం విశేషం. మెగా డాటర్ నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ చిత్రం రూపొందగా యదు వంశీ దర్శకత్వం చేశారు. విడుదలైన ప్రతి చోటా సినిమాకు ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీల అప్రిషియేషన్స్ కూడా అందుకుంటోంది. తాజాగా సూపర్ స్టార్ మహేష్ 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర యూనిట్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు. 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు సంబంధించి మంచి విషయాలు విన్నాను. తొలి చిత్రంతో నిర్మాతగా సక్సెస్‌గా సాధించిన నిహారిక కొణిదెలకు అభినందనలు. సినిమాలో సక్సెస్‌లో భాగమైన చిత్ర యూనిట్‌కు అభినందనలు. సినిమాను త్వరలోనే చూస్తాను' అంటూ మహేష్ తెలియజేశారు.కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలో సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రేక్షకులు సినిమాను ఆదరించారని ..రానున్న రోజుల్లో కలెక్షన్స్ మరింత పెరుగుతాయని ట్రేడ్ వర్గాలంటున్నాయి.

## రజనీకాంత్‌తో నటించడం అంటే..

## జ్వరం వచ్చేసింది

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందిస్తున్న 'వేట్టయ్యన్'లో యువ నటి దుషార విజయన్ ఛాన్స్ దక్కించుకుంది. ఇటీవలే సినిమాలో తన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకోగా డబ్బింగ్ కూడా పూర్తి చేసింది. ఈ అవకాశంపై ఆమె స్పందించింది. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అ షూటింగ్ సమయంలో జరిగిన తన అనుభవాలను పంచుకుంది.'వేట్టయ్యన్' చిత్రంలో తలైవర్‌తో కలిసి నటించాననే గర్వంతో పాటు భయం ఏర్పడింది. షూటింగ్‌కు ముందు రోజు ఏకంగా జ్వరమే వచ్చింది. ఆయనతో కలిసి నటించే సమయంలో ఒక వైపు జ్వరం, మరోవైపు ముచ్చెమటలు పట్టాయని తెలిపింది. పట్టరాని సంతోషం.. మరోవైపు భయం, ఆందోళన. ఈ రెండింటిని ఏక కాలంలో అనుభవించాను. అలాంటి మానసికస్థితిలో రజనీతో కలిసి నటించాను. ఇది ఒక కలగానే ఉంది. అలాగే, ఫహద్ ఫాజిల్‌తో కలిసి 'వేట్టయ్యన్' కోసం కలిసి చేయడం కూడా గొప్ప అనుభూతిగా ఫీలవుతున్నాను. అందుకే 'రాయన్' తరహాలోనే 'వేట్టయ్యన్' మూవీ కూడా నా కెరీర్‌లో నిలిచిపోతుంది' అని పేర్కొన్నారు. 'బోధై ఏరి బుద్ధి మారి' చిత్రం ద్వారా 2019లో చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది నటి దుషారా విజయన్. ఆ తరువాత పా.రంజిత్ దర్శకత్వం వహించిన 'సార్పట్టా పరంబరై' చిత్రంతో నటిగా మంచి పేరు తెచ్చుకోవడంతో అవకాశాలు వరుస కట్టాయి. అలాగే 'నక్షత్రం నగర్గిరదు', 'కళువేత్తి మూర్కన్', 'అనీతి' వంటి చిత్రాల్లో నటించింది ఇటీవలే ధనుష్ హీరోగా వచ్చిన 'రాయన్' చిత్రంలో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'వేట్టైయాన్' లో, విక్రమ్ 'వీర ధీర శూరన్' చిత్రంలోనూ నటిస్తోంది.





## కంగువ ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ కంగువ. సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కంగువ ట్రైలర్ రానే వచ్చింది. మేకర్స్ నేడు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఓ రహస్యమైన ద్వీపంలో గిరిజనులందరినీ నియంత్రించేందుకు క్రూరమైన అధిరన్, అతని గ్యాంగ్ దురాగతాలతో మొదలైంది.బాబీ డియోల్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో శక్తివంతమైన పాత్రలో కనిపిస్తుండగా.. అతడి గ్యాంగ్ నుంచి అమాయక ప్రజలను రక్షించేందుకు సూర్య ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు రోమాలు నిక్కపొడుచుకునేలా సాగుతూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు.

## స్త్రీ-2 అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డు

### స్టార్ హీరోల సినిమాలను మించి అంచనాలు

రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా అమర్‌కౌశిక్ తెరకెక్కించిన కామెడీ హారర్ చిత్రం 'స్త్రీ 2' . ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. హిందీలో అడ్వాన్స్ బుకింగ్స్‌లో స్టార్ హీరోల సినిమాలను దాటేసింది. తాజాగా 'స్త్రీ 2' సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. బాలీవుడ్‌లో 'ఫైటర్', 'కల్కి 2898 ఏడీ'ల అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను అది దాటేసింది. ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా వచ్చినట్లు చిత్రబృందం పేర్కొంది. ఇదిలాగే కొనసాగితే.. తొలిరోజు కలెక్షన్లు కూడా ఈ సినిమాలను దాటేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. బాలీవుడ్‌లో ఆగస్టు 15న విడుదల కానున్న చిత్రాలన్నిటి అడ్వాన్స్ బుకింగ్స్ కంటే 'స్త్రీ 2'కే ఎక్కువ రావడం విశేషం. 'స్త్రీ 2' విషయానికొస్తే.. ఒకవైపు భయపెడుతూనే మరోవైపు నవ్వుల్లో ముంచెత్తేవిధంగా తెరకెక్కించారు. 2018లో వచ్చిన 'స్త్రీ' మూవీకి ఇది సీక్వెల్. ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ఇటీవల విడుదలైన మూవీ ట్రైలర్ సినీప్రియుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. దీనితో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెరిగాయి. చిత్రబృందం అభిమానుల కోసం ఆగస్టు 14న ప్రత్యేక ప్రివ్యూ షోలను ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించింది.





# అనంతపురంలో దులీప్ ట్రోఫీ టోర్నమెంట్

భారత జట్టు కేప్టెన్ రోహిత్ శర్మ, బ్యాటింగ్ మెషీన్ విరాట్ కోహ్లీ.. అనంతపురానికి రానున్నారు. వారితో పాటు జాతీయ జట్టులో ఆడే కొందరు సీనియర్ ప్లేయర్లూ అనంతపురంలో మకాం ఉండబోతోన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ చకచకా పూర్తి చేస్తోంది. రంజీ మ్యాచ్‌లను ఆడబోతోండటమే దీనికి కారణం. దేశవాళీ క్రికెట్‌లో భాగంగా దులీప్ ట్రోఫీ టోర్నమెంట్‌ను అనంతపురంలో నిర్వహించబోతోంది బీసీసీఐ. అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి చెందిన స్టేడియం.. ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యాన్ని ఇవ్వబోతోంది. దులీప్ ట్రోఫీని ఆడాలని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నిర్ణయించారు. తొమ్మిది సంవత్సరాల తరువాత దులీప్ ట్రోఫీ టోర్నమెంట్‌తో రోహిత్ శర్మ మళ్లీ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అడుగుపెట్టబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. సుదీర్ఘ విరామం తరువాత విరాట్ కోహ్లీ కూడా దేశవాళీ మ్యాచ్‌లను అడనున్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు కేఎల్ రాహుల్, రవీంద్రజడేజా, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, తిలక్ వర్మ, షాబాజ్ అహ్మద్,.. ఇలా జాతీయ జట్టు తరఫున ఆడుతున్న స్టార్ ప్లేయర్లందరూ అనంతపురంలో ప్రత్యక్షం కాబోతోన్నారు. ఫ్యాన్స్‌ను ఆలరించనున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన దులీప్ ట్రోఫీ తొలి మ్యాచ్ జరుగనుంది. అదే నెల 22వ తేదీ వరకు కొనసాగుతుంది. అంటే దాదాపుగా మూడు వారాల పాటు జాతీయ జట్టు క్రికెటర్లు అనంతపురంలో మకాం ఉండబోతోన్నారు. దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ ఆడబోయే జట్లన్నీ ఇక్కడికి రానున్నాయి. వెస్ట్ జోన్, సౌత్ జోన్, ఈస్ట్ జోన్, నార్త్ జోన్, సెంట్రల్ జోన్, నార్త్-ఈస్ట్ జోన్ టీమ్‌లు ఈ మ్యాచ్‌లను ఆడనున్నాయి. ఆయా జట్లల్లో అనేకమంది ఐపీఎల్ ప్లేయర్లు సైతం ఉన్నారు. శివం మావి, అవేష్ ఖాన్, ధృవ్ జురేల్, యాష్ ఠాకూర్, నెహాల్ వధేరా, ప్రభ్‌సిమ్రన్ సింగ్, హర్షిత్ రాణా, సాయి సుదర్శన్ వంటి స్టార్లు అనంతపురంలో మెరుపులు మెరిపించనున్నారు.





## బరువు పెరగడంలో వినేష్ ఫొగాట్‌దే తప్పు!

100 గ్రాముల బరువు అధికంగా ఉందనే కారణంగా పారిస్ ఒలింపిక్స్ 2024లో ఫైనల్ చేరిన భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫొగాట్‌పై అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. ఈ అంశం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఒలింపిక్స్ నిబంధనలతో పాటు.. వినేష్ ఫొగట్ బరువు పెరగకుండా చూసుకోలేదని.. భారత ఒలింపిక్ సంఘం, మెడికల్ టీమ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజాగా.. ఈ విమర్శలపై ఐఓఏ(ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్) ఛైర్‌పర్సన్ పీటీ ఉష స్పందించారు. బరువు పెరగడంలో వినేష్ ఫొగట్‌తో పాటు ఆమె వ్యక్తిగత కోచ్‌లు, సహాయక సిబ్బందిదే తప్పు అంటూ సంచలన స్టేట్‌మెంట్ ఇచ్చారు. వినేష్ ఫొగట్ బరువు పెరగడంలో ఐఓఏ మెడికల్ టీమ్ తప్పిదం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. మా మెడిలక్ టీమ్.. అథ్లెట్లు గాయపడితే.. వారు త్వరగా కోలుకునేలా చేస్తుందని, వారికి అవసరమైన వైద్య సాయం అందించడం, ఇంజూరీ మెనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పిస్తుంది తప్పా.. వారి బరువు, డైట్, ట్రైనింగ్‌ను పర్యవేక్షిందంటూ వెల్లడించారు. ఐఓఏ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిన్షా పార్దివాలపై వచ్చిన విమర్శలను ఉష ఖండించారు. రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, జూడో వంటి వెయిట్ కేటగిరికి సంబంధించిన క్రీడల్లో అథ్లెట్లు, వారి కోచ్‌లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చాలా ఉంటాయని, బరువు, ఫిట్‌నెస్, డైట్ విషయంలో వారిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. అయితే.. కేవలం 100 గ్రాముల అధిక బరువు ఉందనే కారణంతో వినేష్ ఫొగట్‌ను డిస్క్వాలిఫై చేయడంతో ఆమె ఏ పతకం పొందకుండా అయింది.

ఈ అంశంపై ఐఓఏ ఇప్పటికే కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే.

ఈ అంశంపై ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు ముగిశాయి. దీనిపిఐ ఈ నెల 13న తీర్పు రానుంది. ఈ క్రమంలోనే పీటీ ఉష.. వినేష్ విషయంలో తమ తప్పు లేదంటూ వెల్లడించారు. అలాగే కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌లో తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఉష తెలిపారు. రూల్స్ ప్రకారం ఆడి ఫైనల్ వరకు చేరిన వినేష్ ఫొగట్‌కు కనీసం సిల్వర్ మెడల్ అయినా ఇవ్వాలని.. ఐఓఏ, స్పోర్ట్స్ కోర్టులో ఫైట్ చేసింది. మరి 13న కోర్టు ఏం తీర్పు ఇస్తుందో చూడాలి. మరి వినేష్

## ఆర్‌సీబీ కెప్టెన్‌గా రోహిత్ శర్మ.. ??

ఐపీఎల్ 2025 వేలం నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాడు. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో రోహిత్ ఏ జట్టుకు ఆడతాడనే విషయంపై నిత్యం చర్చ జరుగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్ జట్ల నుంచి కెప్టెన్సీ ఆఫర్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంతేకాదు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టులోకి కూడా రోహిత్ వెళుతున్నాడని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆర్‌సీబీ కెప్టెన్ హిట్‌మ్యాన్ అని నెట్టింట న్యూస్ చక్కర్లు కొడుతోంది. తాజాగా ఇదే విషయంపై ఆర్‌సీబీ మాజీ ప్లేయర్, మెంటార్ దినేశ్ కార్తీక్‌కు ఓ ప్రశ్న ఎదురైంది. క్రిక్‌బజ్ ఇంటరాక్షన్‌లో అభిమానులతో డీకే చిట్‌చాట్ నిర్వహించాడు. ఈ క్రమంలో ఓ అభిమాని రోహిత్ శర్మ గురించి ప్రశ్నించాడు. ఆర్‌సీబీ కెప్టెన్‌గా రోహిత్ ఉంటే ఎలా ఉంటుంది? డీకే అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు ఆర్చర్యపోయిన డీకే.. ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. దాంతో వేలంలో హిట్‌మ్యాన్‌ను కొనుగోలు చేసే ప్రయత్నం ఆర్‌సీబీ చేస్తుందని నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఐపీఎల్ 2024 ముందు ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టిన రోహిత్ శర్మను తప్పించి హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలను ముంబై ఇండియన్స్ మేనేజ్మెంట్ అప్పగించింది. ఉన్నపళంగా కెప్టెన్సీ నుంచి తప్పించడంతో రోహిత్ అసంతృప్తిగా ఉన్నాడు. ఐపీఎల్ 2024 సందర్భంగా ఈ విషయం స్పష్టమైంది. గతంలో ముంబై జట్టుతో తన ప్రయాణం ముగిసిందని కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌తో రోహిత్ అన్నాడు. ముంబై రిటెన్షన్‌కు హిట్‌మ్యాన్ ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది. చూదాలి మరి ఐపీఎల్ 2025లో రోహిత్ ఏ జట్టుకు ఆడుతాడో.





PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).